# 7

# అన్యజనులు, మనస్సాక్షి, సువార్త పని

## (2:14, 15)


అధ్యాయం 1లోని మన పఠనంలో, అన్యజనులకు వ్యతిరేకంగా పౌలు వ్యాజ్యాన్ని చూచాం. వారు దేవుని నీతి అవసరతలోనున్న పాపులని అతడు స్థాపించాడు (18-32 వచనాలు). యూదులు కూడా దోషులే అయ్యుండి నిరుత్తరులైయున్నట్టు పౌలు 2వ అధ్యాయంలో చూపించాడు (1 వచనం; 17ఎ వచనం చూడు). యూదులవైపు మన దృష్టిని మరల్చక ముందు, అన్యజనులను గూర్చి పౌలు చెప్పినదానికి మరో పాఠాన్ని అర్పించుదాం.[1] ఈ పఠనం 2:14, 15 అనే లేఖన భాగం మీద కేంద్రీకరించుదాం.

2వ అధ్యాయం ప్రాథమికంగా యూదుల ఆత్మసంబంధమైన లోపాలను గూర్చినదైనా, అప్పుడప్పుడు పౌలు యూదేతరులను ప్రస్తావించుచుతూ ఉంటాడు. ఉదాహరణకు, 9వ వచనం యిలా అంటుంది, "దుష్కార్యముచేయు ప్రతి మనుష్యుని ఆత్మకు, మొదట యూదునికి గ్రీసుదేశస్థునికి కూడ, శ్రమయు వేదనయు కలుగును." "గ్రీసుదేశస్థుడు" అంటే "యూదేతరునికి" సమానం, తరువాత "అన్యులతో" సమానం.

మరల, పౌలు యిలా అన్నాడు, "ధర్మశాస్త్రము లేక పాపము చేసినవారందరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరు" (2:12). "ధర్మశాస్త్రము లేక పాపము చేసినవారు" అన్యజనులు. వారికి మోషే ధర్మశాస్త్రము లేదు. "వీరు ధర్మశాస్త్రము లేకయే నశించెదరని" పౌలు అన్నాడు. ఇది న్యాయమైనట్టు తోచలేదని ఎవరైనా ఆక్షేపించవచ్చు: "వారికి ధర్మశాస్త్రం లేకుంటే వారెందుకు నశించాలి?" అన్యజనులకు చట్టముంది అనేది పౌలు జవాబైయుంది. వారికి మోషే ధర్మశాస్త్రం లేదు గాని, వారికి చట్టమనేది ఉంది:

> ధర్మశాస్త్రము లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు. అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చుచుండగను, వారి తలంపులు ఒక దానిమీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పు లేదని చెప్పుచుండగను, ధర్మశాస్త్రసారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు (14, 15 వచనాలు).

"మోషే ధర్మశాస్త్రానికి వెలుపట అతడున్నా అన్యజనుడు నిజమునకు ధర్మశాస్త్రపు పరిధికి వెలుపట లేడు" అని ఒక రచయిత అన్నాడు.[2]




అన్యజనులు (వెలుపట ఉన్నారు)

"ధర్మశాస్త్రము లేక యున్నారు" –
మోషే ధర్మశాస్త్రమునకు వెలుపట
(కాని యితర చట్టాలు కలిగియున్నారు)

ప్రధాన అంశపు క్రమాన్ని విడిచి వేరు సంగతిని ఎత్తినట్టు సూచిస్తూ కొందరు తర్జుమాదారులు 14, 15 వచనాలను బ్రాకెట్లులలో పెడతారు (NIV; KJV; NKJV; ASV; NCV). (ఆ రెండు వచనాలను తొలిగించినట్టయితే, మూల వాక్యం సరళంగా సాగిపోతుంది.) 2:14, 15 వచనాలు మాట్లాడే సంగతిని విడిచి వేరు సంగతిని ఎత్తిందని[3] భావించాలో లేదో, కాని ఆ లేఖన భాగాన్ని దానివరకే పఠించవచ్చు.

ఈ పాఠానికి, "అన్యజనులు, మనస్సాక్షి, సువార్త పని" అని నేను పేరు పెట్టాను. మొదట మూల వాక్యాన్ని మనం సర్వే చేసి అన్యజనులతో దేవుని సంబంధాన్ని ఆలోచించుదాం. ఆ తరువాత మనం మనస్సాక్షిని గూర్చి చర్చించుదాం. "క్రొత్త నిబంధనలో మనస్సాక్షిమీద బహు ప్రకాశవంతమైన లేఖన భాగం రోమా 2:14, 15" అని Steven Barabas అన్నాడు.[4] (రోమీయులకు వ్రాసిన పత్రికను చదవడంలో ఎదురయ్యే సవాలు ఏమంటే, దాదాపు ప్రతి పేరాగ్రాఫులోను, ప్రాముఖ్యమైన దైవతత్వ శాస్త్రపు లేఖన భాగం కన్పిస్తుంది – తరచు ఒక ప్రక్క ఆలోచనగా.) ఎట్టకేలకు, లోకానికి సువార్త ప్రకటించాలనే క్రీస్తు ఆజ్ఞకు మన జవాబును 14, 15 వచనాలు మార్పు కల్గిస్తాయా లేదా అనేదాన్ని మనం ఆలోచించాలి.

## అన్యజనులకు చట్టముంది

### "స్వాభావికంగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలు చేస్తారు"

మూల వాక్యాన్ని పరిశీలించడంతో ఆరంభించుదాం. పౌలు యిలా ఆరంభించాడు, "ధర్మశాస్త్రము[5] లేని అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినయెడల ..." (14ఎ వచనం). అధ్యాయం 1లో, అన్యజనుల లోకాన్ని గూర్చి అపొస్తలుడు బహు కాంతిహీనమైన పటాన్ని చిత్రించాడు. అదే సమయంలో, ఆలాటి పరిస్థితికి "మినహాయింపులు" ఉన్నాయని అతనికిని, యితరులకును విదితమైనట్టుంది. అన్యజనులతో ప్రతి ఒక్కరు లైంగిక అవినీతికి పాల్పడినవారు కారు (1:24–27) లేదా సంపూర్ణమైన అక్రమానికి తిరిగినవారు కారు (28–32 వచనాలు). ఈ విధంగా, కొందరు "అన్యజనులు [మోషే] ధర్మశాస్త్రము లేనివారైనా స్వాభావికంగా [మోషే] ధర్మశాస్త్రపు క్రియలను జరిగించినట్టు" పౌలు చెప్పాడు.

మన ప్రశ్న క్రింద ఉన్న అన్యజనులు మోషే ధర్మశాస్త్రానికి విధేయులయ్యారని

పౌలు చెప్పడం లేదు; వారికి ధర్మశాస్త్రం లేదు గనుక వారు ఆ పని చేసియుండరు. కానప్పటికిని, వారు ధర్మశాస్త్ర "సంబంధమైనవాటిని" జరిగించారు. అంటే, మోషే ధర్మశాస్త్రముచే ఆజ్ఞాపింపబడిన – అదే "సంగతులను" వారు వెంబడించారు – వారు అదే రకమైన పనులను చేశారు. ఉదాహరణకు, "నీ తండ్రిని తల్లిని సన్మానించుము" అని అయిదవ ఆజ్ఞలో ఉంది (నిర్గమకాండము 20:12ఎ), అన్యజనులలో అనేకులు వారి తలిదండ్రులను సన్మానించారు. "నరహత్య చేయకూడదు" అని ఆరవ ఆజ్ఞ చెప్పింది (13 వచనం), హత్య చేయడం తప్పని ఎక్కువ మంది నమ్మారు. "వ్యభిచరింపకూడదు" అని ఏడవ ఆజ్ఞ చెప్పింది (14 వచనం), మరియు వారిలో కొందరు తన జంటకు నమ్మకంగా ఉన్నారు. "దొంగలింపకూడదు" అని ఎనిమిదవ ఆజ్ఞ చెప్పింది (15 వచనం), దొంగిలించడం నేరమని వారిలో అధిక సంఖ్యాకులు తలంచారు.

అన్యజనులకు పది ఆజ్ఞలు లేకుంటే, ఈ సూత్రాలను అనుసరించాలని వారికి ఎలా తెలుసు? వారు "స్వాభావికంగా" ఈ కార్యములు జరిగించారని పౌలు అన్నాడు. "స్వాభావికంగా" అని తర్జుమా చేయబడిన (*phusei*) అనే మాటకు అక్షరార్థం "ప్రకృతి సిద్ధంగా" (*phusis* అనే పదంనుండి "ప్రకృతి" అనేది వచ్చింది). ధర్మశాస్త్రంచేత ఏది కోరబడిందో, వారు "సహజంగానే" చేశారు అనేది మనలో కొందరు వాడతారు (CJB). Thayer's Lexicon ప్రకారం, రోమా 2:14లో *phusei* అనేదాని అర్థం "ఏది సరియైనది తగినదో అనే వారి సహజమైన భావంచేత" అన్యజనులు నడిపింపబడ్డారని.[6]

1:26, 27లో ఉపయోగింపబడినట్టు, "స్వభావము," "స్వాభావికము" అనే పదాలను చర్చించడంలో "స్వాభావికము" అనేది "దేవుడు సృజించిన క్రమము" అని యిద్దరు రచయితలు తీర్మానించారు. కొన్ని సంగతులు సరియైనవని, తక్కినవి తప్పుడువని అన్యజనులు స్వాభావికంగా ఎరుగుదురు ఎందుకంటే దేవుడు ప్రజలను నిర్మించిన విధానమది.

## "ధర్మశాస్త్ర సారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు"

"అన్యజనులు స్వాభావికముగా ధర్మశాస్త్ర సంబంధమైన క్రియలను చేసినట్టు" చెప్పిన పిమ్మట (2:14ఎ), "వారు ధర్మశాస్త్రము లేనివారైనను, తమకు తామే ధర్మశాస్త్ర మైనట్టున్నారు" అని పౌలు అన్నాడు (14బి వచనం). "తమకు తామే చట్టమైయున్నట్టి వారిని" గూర్చి మనం మాట్లాడతాం. అంటే, వారు నరుని యొక్క గాని లేక దేవుని యొక్క గాని చట్టాలను అంగీకరించేవారు కారు, కాని తమ సొంత హృదయాల ఆదేశాలను వెంబడించేవారని భావం. ఆలాటి మనుష్యులు యిక్కడ పౌలు మనస్సులో లేరు. "తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు" అని అన్న తరువాత, అది ఎందుకో అతడు వివరించాడు: "ధర్మశాస్త్రసారము తమ హృదయములయందు వ్రాయబడినట్టు చూపుచున్నారు" (15ఎ వచనం).[7] దేవుని చట్టానికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేసినవారిని అపొస్తలుడు వర్ణించడం లేదు, కాని "ధర్మశాస్త్రము యొక్క పని" "తమ హృదయముల మీద వ్రాయబడినట్టు" కనుపరచే (ప్రదర్శించే) వారిని గూర్చి మాట్లాడుతున్నాడు.

"ధర్మశాస్త్రము యొక్క పని" (15ఎ వచనం) అంటే, ప్రాథమికంగా "ధర్మశాస్త్రసారము" అనియే. అన్యజనుల "హృదయముల మీద వ్రాయబడింది" స్వయంగా ధర్మశాస్త్రం కాదు, కాని "ధర్మశాస్త్ర సారమైయుంది" – అంటే, మోషే ధర్మశాస్త్రం కావలెనని కోరిన "పని." "ధర్మశాస్త్రము కావలసినదిగా కోరినవి వారి హృదయముల మీద వ్రాయబడి యున్నవని" NIV అంది.

"హృదయము" (*kardia*) (బైబిల్లో తరచుగా సూచింపబడినట్టు), అంతరంగ పురుషునికి అలంకారంగా ఉపయోగింపబడింది: "మనో భావనకు, ఉద్వేగమునకు, వాత్సల్యము, వాంఛకు నిలయమైయుంది," "గ్రహణ శక్తికి సహా అది నిలయమైయుంది."[8] "వ్రాయబడిన" (*graptos, grapho*నుండి, "వ్రాయుట" అని అర్థం) ఇది కూడా అలంకారంగానే వాడబడింది – "అపజయము అతని ముఖం మీద వ్రాయబడింది" అన్నట్టు. అంటే, కొన్ని నైతిక బాధ్యతలు వారి హృదయముల మీద అదృశ్యమైన కలంతో లోపలికి వ్రాయబడినట్టు, స్థాపించబడ్డాయి.

ధర్మశాస్త్రము ఆవశ్యకమైనట్టు చెప్పబడినవి అన్యజనుల హృదయముల మీద వ్రాయబడియున్నవనుటలో, పౌలు బుద్ధిపూర్వకమైన తారతమ్యాన్ని గీస్తున్నట్టున్నాడు: యూదుల ధర్మశాస్త్రము వెలుపట (రాతి పలకలమీద; నిర్గమకాండము 24:12), వ్రాయబడగా, అన్యజనుల చట్టము *అంతరంగమందు* (వారి హృదయముల మీద) వ్రాయబడింది.

ధర్మశాస్త్రము "వారి హృదయముల మీద వ్రాయబడినట్టు" అన్యజనులు ప్రదర్శించారు. వారికి ధర్మశాస్త్రం లేకపోయినా, ధర్మశాస్త్రమందు వ్రాయబడిన అనేక సంగతులు వారు "స్వాభావికంగానే" జరిగిస్తున్నారు. ఈ విధంగా, (పౌలు ఉపయోగించిన ప్రయోగంలో) "తమకు తామే ధర్మశాస్త్రమైనట్టున్నారు."

అన్యజనులకు నిజంగానే చట్టముందని పౌలు స్థిరపరచగా, అతడు విషయాలను ప్రస్తావించాడు – హృదయము, మనస్సాక్షి, మరియు తలంపులు – ప్రతిదానికి అతడు ఒక పనిని నియమించాడు (15 వచనం). ఏదియెలాగున్నా, హృదయము, మనస్సాక్షి, ఆలోచించగల సామర్థ్యం అనేవి మూడు వేరైన, ప్రత్యేకమైన శక్తి విభాగములు కావు. ఈ మూడును దేవుడు ప్రసాదించిన మనస్సుల పనులే. (మన "స్పృహ" యొక్క పనులుగా మనం వీటిని ఆలోచించవచ్చు.) హృదయము, మనస్సాక్షి, ఆలోచనలు అని అనడంలో, అంతరంగ పురుషుని పౌలు అరలగా విభాగించాలని ఉద్దేశించలేదు. కాని, కొన్ని చర్యలు తప్పు, కొన్ని చర్యలు రైటు అని తార్కిక జ్ఞానంగలవారు ఎరిగిన అంతరంగ విధానాన్ని అతడు వర్ణిస్తున్నాడు.

### "అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చుచుండగ"

"ధర్మశాస్త్ర సారము (పని)" కొందరు అన్యజనుల "హృదయముల" మీద "వ్రాయబడి యున్నట్టు" ప్రకటించిన తరువాత, "అట్టివారి మనస్సాక్షి కూడ సాక్ష్యమిచ్చు చుండగను" అని పౌలు అన్నాడు (2:15బి). "మనస్సాక్షి" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం (*suneidesis*) (*sun*) "తో," మరియు "ఎరుగు" (*oida*) అని అర్థమిచ్చు పదంతో కలిసిన

సంయుక్త పదమైయుంది. "Conscience" అనే ఆంగ్ల పదం లాటిన్‌నుండి వచ్చింది; దానికి అదే అర్థం: "con" ("తో") కూడ "science" ("తెలివి"). అది ఆంగ్లంలో గాని, గ్రీకులో గాని "[తన్నుతాను] ఎరుగుటతో కూడినదైయుంది."[9] అది "అంతరంగపు ఎరుకకు" సంబంధించింది – అయితే అంతరంగపు ఎరుక దేన్ని గూర్చినది? (మన దినాల్లోవలెనే) పౌలు దినాల్లో, అది తప్పు ఒప్పుల అంతరంగ ఎరుకైయుంది. *Suneidesis*ను నిర్వచించడంలో, ఒక నిఘంటువు "నైతిక మనస్సాక్షి" అని అన్నది.[10]

ఒక నాస్తిక స్నేహితునితో Prentice Meador భోజనం చేస్తున్నాడు. దేవునియందు నమ్మికయుంచక పోవడానికి అతని కారణాలు ఆ స్నేహితుడు చెప్పుతుండగా, భోజనపు బల్ల క్రింద సోదరులు Meador అతని కాలిని తన్నాడట. ఆ మనిషి వింతగా చూచాడు. అయినా అది పరాకువలన (అజాగ్రత్తవలన) జరిగియుంటుందని తలచి అతడు తన మాటలను కొనసాగించాడు. మరుక్షణంలో, సువార్తికుడు అతని కాలిని మరల తన్నాడు. ఇలా పలుమారులు జరిగిన తరువాత, ఆ మనుష్యుడు ఆగి, "నీవు అలా చేయకూడదు!" అని అన్నాడట. సహోదరులు Meador అతని కండ్లలోనికి చూస్తూ " 'should' అనే ఆలోచన నీకు ఎక్కడనుండి వచ్చింది?" అని అడిగాడట. "ప్రతి వ్యక్తికి" "వలెను 'ought' మరియు 'should' అనే భావన ఉన్నట్టు తెలిపి" తన కథను చెప్పడం ముగించాడు.[11]

మనస్సాక్షిని గూర్చి మనం తరువాత ఆలోచిస్తాం. ప్రస్తుతానికి, కొన్ని సంగతులు "రైటు," కొన్ని యితర సంగతులు "తప్పు" అనే స్వాభావికమైన భావంతో ప్రతి వ్యక్తి జన్మించాడు అనే వాస్తవాన్ని నేను నొక్కి చెప్పగోరతాను. గనుక, ఒక వ్యక్తి ఏమి చేసినా, ఈ అంతరంగపు మార్గదర్శి ఆ వ్యక్తికి ఫలాన పని తప్పో ఒప్పో "సాక్ష్యమిస్తుంది."

అంతరంగపు బుద్ధి చెప్పేదాని ఫలితాన్ని పౌలు ఈ విధంగా వ్యక్తపరచాడు: "వారి తలంపులు ఒకదాని మీద ఒకటి తప్పు మోపుచు లేక తప్పు లేదని చెప్పుచుండగను ..." (15సి వచనం). అతడు తప్పు చేసినట్టు అతని మనస్సాక్షి తీర్మానించినట్టయితే, అతని తలంపులు అతనిపై నేరం మోపుతూ ఉంటాయి (13:5 చూడు). "దోష భరితమైన మనస్సాక్షిని కలిగియుండడం" అని మనం దాన్ని పిలుస్తాం. ఒప్పు చేసినట్టు ఒకని మనస్సాక్షి తీర్మానించినట్టయితే, అతని తలంపులు అతని కాపాడతాయి (9:1 చూడు). "మంచి మనస్సాక్షి కలిగియుండడమని" మనం దాన్ని పిలుస్తాం.

రోమా 2:15లో[12] చట్ట ప్రకారమైన పదాలు ఉపయోగింపబడినట్టు నీవు గమనించి యుండవచ్చు: "ధర్మశాస్త్రము," "సాక్ష్యమిచ్చుచుండగను," "తప్పు మోపుచు," "తప్పు లేదని చెప్పుచుండగను." ఆ సెట్టింగ్ కోర్టు రూములా ఉంది. 15వ వచనం చివరి భాగాన్ని NEB యిలా తర్జుమా చేస్తుంది: "వారి మనస్సాక్షి సాక్షియని పిలువబడింది, వారి సొంత తలంపులు ఏ వైపునైనా కేసును వాదిస్తుంది, వారికి విరోధంగా లేక వారి పక్షంగా." ఈ కోర్టు రూములో, మనస్సాక్షి న్యాయాధిపతిగాను, సాక్షిగాను, కోర్టువారివలన నియమింపబడిన పంచాయితీగాను – తక్షణ తీర్పును యిస్తుంది. అటు తరువాత అది శిక్ష విధించునదిగాను కోర్టు తీర్మానాన్ని నెరవేర్చునదిగాను పని చేస్తుంది. Alfred Tennyson యిలా రాశాడు,

> … తన గుండెలో నిశ్శబ్దమైన కోర్టు న్యాయాన్ని ఎప్పుడును భరించుతుంది. అతడే న్యాయాధిపతిగాను జ్యూరీగాను న్యాయస్థానంలో నేరము మోపబడినవారు నిలుచు చోటును చెరసాలను అయ్యింది.[13]

పౌలు మరోసారి మానవ జాతి యొక్క సార్వత్రిక దోషాన్ని స్థిరపరచుతున్నాడు. ప్రతి స్థలములోని ప్రజలు జీవించడానికి ఏదో యొక నైతిక ప్రమాణముంటుంది. C. S. Lewis యిలా రాశాడు, "లోకవ్యాప్తంగా ఉన్న మానవాళికందరికి ఫలాని మార్గంలో నడవాలనే ఒక వింతైన ఐడియా ఉంది, నిజంగా వారు దానినుండి తప్పించుకోలేరు."[14] కొన్నిసార్లు ప్రజలు ఆ ప్రమాణం మేరకు జీవిస్తారు, కాని కొన్నిసార్లు వారు అలా చేయరు. రెండవది సంభవించినప్పుడు, వారు తమ చేతనే దోషులుగా తీర్చబడతారు. అప్పుడు, వారు రక్షణ యొక్క అవసరతను గుర్తిస్తారు.

## సంగ్రహం చేయడానికి

సంబంధించిన విషయాలు తెలపడానికి సాగకముందు, దేవునితో అన్యజనులకున్న సంబంధాన్ని గూర్చి మనం ఏమి నేర్చుకున్నామో దాన్ని సంగ్రహం చేసి – క్రీస్తు యొక్క బలి అన్యజనులకు ఎందుకు అవసరమైయున్నట్టు పౌలు నిర్బంధం చేస్తున్నాడో చూద్దాం. ప్రత్యక్షత లేకుండ దేవుడు అన్యజనుల లోకాన్ని విడిచిపెట్టలేదని రోమా 1లో పౌలు నొక్కి చెప్పాడు. ఆ అధ్యాయాన్ని మనం చదువుతున్నప్పుడు, యూదేతరులకు దేవుడు పలు మార్గాల్లో తన్ను బయలుపరచుకున్నాడని గుర్తించాం. ఆ బయల్పాటు బలులు అర్పించవలసిన "పితరుల పారంపర్యములుగా" చేర్చబడినట్టు మనం ఆలోచించవచ్చు. ఏదియెలాగున్నా, ఆ పారంపర్యముల జ్ఞాపకం సన్నగిల్లినా, సృజింపబడిన లోకమందు దేవత్వం యొక్క రుజువు యింకా నిలిచే ఉంది (1:18–20). ఇప్పుడు, అధ్యాయం 2లో, మోషే ధర్మశాస్త్రం యొక్క విధులను యూదేతరులు స్వాభావికంగానే అనుసరించారు ఎందుకంటే దేవుడు వారికి మనస్సాక్షిని ప్రసాదించాడు. యూదుల ధర్మశాస్త్రము, అన్యజనులు కలిగియుండిన చట్టము మధ్యగల సంబంధము మరియు తారతమ్యము ఈ క్రింద యివ్వబడిన **చార్టులో** చూడవచ్చు.[15]

"దేవుని ఎదుట చట్టం లేకుండిన నరుడు ఎన్నడూ లేడు!" అని J. D. Thomas నిర్బంధం చేశాడు.[16] యూదులు తమ ధర్మశాస్త్రాన్ని నిర్దోషంగా ఆచరించియుండి నట్టయితే, వారికి రక్షణ యొక్క అవసరత ఉండకపోయేదే. అన్యజనులు తమ చట్టానికి నమ్మకంగా ఉండియున్నట్టయితే, తమ కొరకు యేసు సిలువపై మరణించవలసిన అవసరత లేకయుండేదే. రోమా పత్రిక తొలి అధ్యాయాలలో పౌలు యొక్క వాదమేమంటే, యిరువురిలో ఏ ఒక్కరును దేవుడు వారికి ప్రసాదించిన వెలుగు మేరకు జీవించలేదు. అందువలన, సకల జనులు – యూదులు, అన్యజనులు – దేవుని నీతి యొక్క అవసరతలో ఎల్లప్పుడును నిలిచియున్నారు!

# ప్రతి ఒక్కనికి మనస్సాక్షి ఉంది

**"మనస్సాక్షిలేని" జనులెవరు?**

మనం రోమా 2:14, 15ను వదలక ముందు, మనస్సాక్షి మీద నేను కొన్ని విషయాలు చెప్పదలచుకున్నాను. మనస్సాక్షిని నిర్వచించడంలో, వ్యాఖ్యానకర్తలు కష్టపడ్డారు, కాని సగటు మనిషికి ఆ సమస్య ఉండదు. "మనస్సాక్షి అంటే ఏమో నాకు నిశ్చయంగా తెలుసు! నేను తప్పు చేసినప్పుడు చెడ్డగా ఫీలయ్యేలా నన్ను చేసే అంతరంగంలో ఉన్న ఒకటి" అని అనేకులు అంటారు. నేనేమి మాట్లాడుతున్నానో అది నీకు తెలిసియుండవచ్చు.

"కొన్ని సంగతులు 'రైటు,' యితర సంగతులు 'తప్పు' అనే స్వాభావికమైన భావనతో ప్రతి వ్యక్తి జన్మించాడని" ముందుగా నేను చెప్పాను. ఏదియెలాగున్నా, మనస్సాక్షి యొక్క వేదనలను అనుభవించకుండినట్టు కన్పించే కొందరిని నీవు ఎరిగియుండవచ్చు: వారు "మనస్సాక్షి లేనివారు" (అని ఎవరైనా చెప్పగలరు). ఒక వ్యక్తి తన మనస్సాక్షికి "వాత" వేయవచ్చునని పౌలు మరొక చోట అన్నాడు (1 తిమోతి 4:2 చూడు). దానితో అది పని చేయడం మానుకొంటుంది. దాని స్వరము నిశ్శబ్దంగా చేయబడేవరకు స్థిరంగా దాని స్వరాన్ని ఒకడు ఆలకింప నిరాకరించవచ్చు. రోమా 14, 15లోని మన పఠనంలో, ఎవడును తన మనస్సాక్షిని ఎన్నడూ అతిక్రమించ కూడదని మనం చూడబోతాం.[17] ఒక వ్యక్తి తన మనస్సాక్షికి వ్యతిరేకంగా వెళ్లిన ప్రతి సమయంలోను, అతడు తన మనస్సాక్షిని కొంచెం తక్కువ ప్రభావం గల దానిగా చేస్తాడు. మానక అలాగే చేయడం వలన, దేవుడు తనకు ప్రసాదించిన కాపుదలను అతడు లయపరచుతాడు.

**"నీ మనస్సాక్షిని మార్గదర్శిగా నీవు ఉండనీయవచ్చా"?**

మనస్సాక్షి యొక్క ప్రాధాన్యతను దాన్ని అతిక్రమించ కూడని ప్రాముఖ్యతను పౌలు ఉపదేశించినందున, ఒకడు చేయవలసిందంతా "తన మనస్సాక్షి ప్రకారం జీవించడమే యని" కొందరు తీర్మానించారు. లోకంలోని కొన్ని ప్రాంతాల్లో తరచుగా వినిపించే ఫిలాసఫీ ఏమంటే, "నీ మనస్సాక్షి నీకు మార్గదర్శిగా ఉండనిమ్ము" అనేది. మనం మన మనస్సాక్షిని దుర్వినియోగం చేయక ఉంచవలసియుండగా, దానంతట అదే, తప్పు చేయని మార్గదర్శియని మనం తీర్మానించకూడదు. పౌలు క్రైస్తవులను హింసించినప్పుడు, అతడు మంచి మనస్సాక్షితోనే ఆ పని చేశాడు (అపొస్తలుల కార్యములు 23:1బి; 26:9).

అది తనకు లభ్యమయ్యే తెలివివలన పరిమితి చేయబడనైయున్నందున, నైతిక, మత సంబంధమైన కార్యములలో మనస్సాక్షి ఒక్కటే చాలని మార్గదర్శియైయుంటుంది. తప్పు ఒప్పుల మధ్య వ్యత్యాసముందని మనస్సాక్షి ఒక వ్యక్తికి చెప్పుతుంది; కాని తాను ఏమి ఉపదేశించబడ్డాడో, ఎక్కువగా దానిమీద ఆధారపడియుంటుంది. అనేకులు విగ్రహాలను పూజించుతారు, బహు భార్యత్వం అనుసరించుతారు; కాని వారిని తమ మనస్సాక్షి గద్దించదు – ఎందుకంటే, వారు బోధింపబడిన విధానం అదే.

ముందుగా, మనస్సాక్షిని నేను న్యాయాధిపతికి, సాక్షికి, న్యాయ నిర్ధారణ చేసేవారికి, శిక్ష విధించేవారందరు ఒక దానియందే ఏకీభవించినవారితో పోల్చాను. చట్టాలు

చేయడమనేది న్యాయాధిపతి, సాక్షి, న్యాయ నిర్ణేతులు లేక శిక్ష విధించేవాని పని కాదు; వారి పని కేవలం చట్టాలను అమలు చేయడమే. అలాగే, మనస్సాక్షి అనేది నేరం మోపే పని – న్యాయం చెప్పే పని అమలు చేసే పనియే గాని, అది చట్టాలు తయారు చేసేది కాదు. దానికి లభ్యమయ్యే ఆత్మసంబంధమైన మరియు నైతిక చట్టాలను అమలు చేయడం మాత్రమే. "అది క్షేమంగా నడిపింపబడునంతమట్టుకే మనస్సాక్షి క్షేమకరమైన మార్గదర్శి యని" చెప్పబడింది – అంటే, దేవుని వాక్య ఉపదేశంచే క్షేమంగా నడిపింపబడునంత మట్టుకే.

## నిష్కళంకమైన మనస్సాక్షిని నిలుపుకొనడం

అధిపతియైన పేలిక్స్ ఎదుట పౌలు తన పక్షముగా చెప్పుకొంటూ యిలా అన్నాడు, "... నేనును దేవునియెడలను మనుష్యులయెడలను ఎల్లప్పుడు నా మనస్సాక్షి నిర్దోషమైనదిగా ఉండునట్లు అభ్యాసము చేసికొనుచున్నాను" (అపొస్తలుల కార్యములు 24:16). "I ... do my best" అని ఆంగ్లంలోని దానికి క్రీడాకారుడు పందెములో పాల్గొనడానికి చేసే అభ్యాసాన్ని గ్రీకు సూచిస్తుంది. "నిష్కళంకమైన మనస్సాక్షికి నన్ను నేను అభ్యాసము చేసికొనుచున్నాను" అని పౌలు అక్షరార్థంగా అన్నాడు.[18] (నొక్కి చెప్పింది నాది.) తీక్షణమైన క్రీడాకారుని అలసిపోయేలా చేసే అభ్యాసం, విసుగులేని సమయపు కేటాయింపును గూర్చి ఆలోచించు. ఎల్లప్పుడు "నిర్దోషమైన మనస్సాక్షి కలిగియుండడానికి" పౌలు అలాటి ప్రయాసను పడేవాడు. నీ మనస్సాక్షి మంచిగాను, క్రమబద్ధంగా పని చేసేదిగాను నిశ్చయంగా ఉంచుకొనడానికి యిక్కడ కొన్ని సలహాలు:

- దేవుని వాక్యాన్ని పఠించడంలో తీవ్రంగా ఉండు.
- పాపాన్ని గూర్చి తీవ్రంగా ఉండు (ఏది తప్పో ఏది ఒప్పో నేర్చుకో).
- పాపాన్ని గూర్చి బైబిలు చెప్పేదాన్ని అంగీకరింప తీక్షణంగా ఉండు.
- నీ మనస్సాక్షిని ఆలకించడంలో తీక్షణంగా ఉండు.
- నీవు తప్పు చేసినట్టు మనస్సాక్షి చెప్పినప్పుడు సరిచేసికొన తీవ్రంగా ఉండు.
- అన్నిటికి పైగా, "తేటైన మనస్సాక్షి" కలిగియుండ తీవ్రంగా ఉండు. నీవు తప్పు చేసినట్టు నీ మనస్సాక్షి చెప్పితే, మారుమనస్సు పొంది శుద్ధీకరణ కొరకు ప్రభువునొద్దకు మరలు (హెబ్రీయులకు 9:14; 10:22 చూడు).

# సమస్త జనులకు అవసరత

## ప్రశ్న

రోమా 2:14, 15కు సంబంధించి మనం మరో విషయాన్ని చర్చించవలసి యుంటుంది. నేను బాలుడుగా ఉన్న రోజుల్లో పెద్దవారు యిలా మాట్లాడుకొంటు

ఉండేవారు, "సువార్త ఎన్నడూ వినకుండ యితర దేశాల్లో ఉన్నవారి సంగతి ఏమిటి? యేసును గూర్చి నేర్చుకునే అవకాశం లేనివారు కూడా నశించిపోతారా?" కొన్నిసార్లు ఈ ప్రతిపాదన వ్యక్తపరచబడేది: "తప్పక, వారు ఎరుగగలిగినదానితో శ్రేష్ఠమైనదాన్ని చేయగలిగితే, దేవుడు వారిని రక్షిస్తాడు!" వారి తీర్మానానికి ఆధారంగా కొన్నిసార్లు రోమా 2:14, 15 ఉపయోగించబడేది. యిలాటి భావనవల్ల ఇతర దేశాల్లో మిషన్ వర్క్ చేయకుండ ఉండే తత్వాన్ని కొందరు పెంపొందించుకున్నారు.

నీవు, నేను "దేవునితో ఆటలాడ" తెగించక ఉందాం; ఎవరు రక్షింపబడతారో, ఎవరు రక్షింపబడరో దేవుడు తీర్మానిస్తాడు మనం కాదు. తక్కినవాటిలోవలే, ఈ విషయంలోనూ, సర్వలోకమునకు తీర్పు తీర్చువాడు న్యాయము చేయడా (ఆదికాండము 18:25). అదే సమయంలో, "వారు ఎరిగినదానితో అతి శ్రేష్ఠమైనదాన్ని జరిగించినంత మట్టుకు" - సువార్త లేకుండ జనులు నేడు రక్షింపబడగలరని రోమా 2:14, 15 ఉపదేశిస్తుందో లేదో మనం న్యాయసమ్మతంగా చర్చించగలం. ఈ విషయాన్ని యీ లేఖన భాగం ఉపదేశిస్తుందని నేను నమ్మను. ఈలాటి తీర్మానానికి నా కారణాలను పంచుకొననివ్వండి.

**పాత నిబంధన పరిస్థితి, క్రొత్త నిబంధన ఏర్పాటు కాదు**

మొదటిగా, యూదులు అన్యజనులనేవారి మధ్య పౌలు చూపే తారతమ్యానికి పూర్వ చరిత్ర పాత నిబంధన పరిస్థితియేగాని, క్రొత్త నిబంధన ఏర్పాటు కాదు. "క్రీస్తుకు ముందు కాల వ్యవధిని" పౌలు 1:18-3:20లో వర్ణించాడని Douglas Moo అన్నాడు.[19] క్రీస్తు రాక ముందు, (వ్రాయబడిన ధర్మశాస్త్రం గల) యూదులతో దేవుడు (వ్రాత రూపకమైన చట్టము లేని) అన్యజనులతో వ్యవహరించినట్టు కాక వ్యత్యాసంగా వ్యవహరించాడు. ఏదియెలాగున్నా, యేసు,

> ... [యూదులు అన్యజనులనే] మీకును మాకును ఉండిన ద్వేషమును, అనగా ... తన శరీరమందు కొట్టివేయుటచేత మధ్యగోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను. ఇట్లు సంధి చేయుచు, ఈ యిద్దరిని [యూదులను, అన్యజనులను] తనయందు ఒక్క నూతన పురుషునిగా సృష్టించి ... దాని ద్వారా వీరిద్దరిని ఏక శరీరముగా చేసి, [సంఘము, ఎఫెసీయులకు 1:22, 23] దేవునితో సమాధానపరచవలెనని యిలాగు చేసెను ... (ఎఫెసీయులకు 2:14-16).

ఇప్పుడు, ప్రభువునందు, "యూదుడని గ్రీసు దేశస్థుడని [అన్యజనుడని] లేదు"; అందరు "క్రీస్తునందు ఏకమైయున్నారు" (గలతీయులకు 3:28). నేడు కొందరు ఒక దానిని (యేసునందు నమ్మికయుంచడంవలన) ఆధారం చేసుకొని రక్షింపబడతారని, మరికొందరు మరొకదానిని ఆధారం చేసుకొని (వారు చేయగల అతి శ్రేష్ఠమైన దానిని) రక్షింపబడతారనడం, "విశ్వాసమొక్కటే" అనే క్రొత్త నిబంధన [ఉపదేశానికి] భిన్నంగా ఉంది (ఎఫెసీయులకు 4:1-6).

### తీర్పు, రక్షణ కాదు

రెండవ స్థానంలో (ఎక్కువ ప్రాముఖ్యమైనది) రోమా 2:14, 15లో (దాని సందర్భంలో) "పౌలు తీర్పును గూర్చి మాట్లాడుతున్నాడే గాని రక్షణను గూర్చి కాదు."[20] కొందరు తమకు అనుగ్రహింపబడిన వెలుగు మేరకు జీవిస్తున్నారు, గనుక రక్షింపబడతారని అతడు స్థాపించడం లేదు. అయితే, తాము పొందియున్న (కలిగియున్న) సత్యం మేరకు ఎవడును జీవించడం లేదు గనుక, అందరు *నశించిపోయారు* అనే విషయాన్ని అతడు నొక్కి చెప్పుతున్నాడు (12 వచనం చూడు). Richard Batey యిలా రాశాడు,

> సువార్తకు వెలుపట తన సామర్థ్యం కొలది మనస్సాక్షి కలిగియు యథార్థవంతుడై యున్నా, పౌలు అన్యునికి ఏ విధమైన నిరీక్షణను యివ్వలేదు. తన నిష్కాపట్యంలో దేవునికి అంగీకారమైయున్నట్టు పౌలు తలంచేయుంటే, తన మిషినెరీ పట్టుదలను (ఉత్సాహాన్ని) అది తీవ్రంగా క్రుంగదీసియుండేదే.[21]

యూదులు గాని, అన్యజనులు గాని – క్రీస్తు లేకుండ సమస్త మానవ జాతి నశించిపోయిందని పౌలు స్థిరపరచాడు. సాధారణమైన లోపమేమంటే, సువార్తను *నిరాకరించినందున* జనులు నశించిపోయారు అనేది. కాదు, కాదు, కాదు. జనులు *పాపులైనందున నశించిపోయారు.* ఈ పాయింటు మీద Chris Bullard ఉపదేశించి నప్పుడు, కట్లపాము కరిచిన మనిషిని గూర్చి చెప్పుతాడు.[22] విషానికి విరుగుడు తన దేహంలోనికి ఎక్కించేలా వైద్య సదుపాయంనొద్దకు వానిని అతని స్నేహితులు తరలించారు.[23] ఏదియెలాగున్నా, ఆ సదుపాయంనొద్దకు వారు సమయంలో చేరలేక పోయారు ఆ మనిషి చచ్చాడు. "విషపు యిరుగుడు అతని ఒంటిలోనికి వెళ్లనందున ఆ మనిషి చచ్చాడా?" అని సహోదరులు Bullard అడిగాడు. సహజమైన (ఆలోచన) జవాబు అవును అనేది. "లేదు, అతడు *కట్లపాముచేత కరవబడినందున చనిపోయాడు*" అని బుల్లార్డ్ అంటాడు. అలాగే, ఒక వ్యక్తి నశించిపోయాడంటే, అతని వ్యక్తిగత పాపమును బట్టియే.

అంగీకరిస్తారో నిరాకరిస్తారో, దాన్నిబట్టి రక్షింపబడతారో నశించిపోతారో అని తేల్చుకోడానికి ప్రజలకు సువార్తనివ్వ యేసు ఈ లోకానికి రాలేదు. ఆయన వచ్చారు ఎందుకంటే, అంతకు *ముందుగానే* మానవజాతి *నశించిపోయింది* (లూకా 19:10). ఆయన సిలువలో మరణించియుండకపోయినట్టయితే నిరీక్షణ లేకయుంది (ఎఫెసీయులకు 2:12), సువార్త వినకుండ నేడు కొందరు రక్షింపబడతారనే భావన మీద J. D. Thomas యిలా కామెంట్ చేశాడు:

> ఈ భావన మీద, ... లోకమంతటిని రక్షించే అతి శ్రేష్ఠమైన మార్గం ఏమైయుంటుందంటే, లోకంలోని ప్రతి ఒక్కరిని అజ్ఞానంలో ఎదుగనియ్యడం. బైబిళ్లను తగులబెట్టి ఎవడూ సువార్త సందేశాన్ని ప్రకటించకయుండేలా చేయడం, అప్పుడు మానవాళియంతా అజ్ఞానం ద్వారా రక్షింపబడడం! ఇది విరుద్ధంగా ఉండ కుదించడమే అయ్యుండ వచ్చుగాని, యిది తార్కికమే.[24]

ఒక వ్యక్తికి సువార్త వినే అవకాశం ఉన్నా లేకపోయినా, క్రీస్తు లేకుండ ఒకడు తన పాపంలోనే నశించిపోతాడనే బైబిలు సత్యాన్ని యింకా బలీయంగా నేను ఉపదేశించలేను (ఎఫెసీయులకు 2:1)! నేను ఈ భాగానికి ఈ పేరు పెడతాను, "సమస్త జనులు ఒక అవసరతలో ఉన్నారు." ఆ అవసరత క్రీస్తు సువార్త కొరకైనది! మరల, దేవుడొక్కడే న్యాయాధిపతియని నేనంటాను; ఎవరు నశించుతారో, ఎవరు రక్షింపబడతారో చివరిగా నిర్ణయించేది ఆయనే. అదే సమయంలో, లేఖనాలకు సంబంధించినంతమట్టుకు, ఎవడైనా సువార్తను విని దానికి లోబడకయున్నట్టయితే, ఏ వ్యక్తియైనా రక్షింపబడిన స్థితిలో ఉన్నట్టు ఆలోచించే హక్కు మనకు లేదు (2 థెస్సలొనీకయులకు 1:8; 1 పేతురు 4:17 చూడు). గనుక, నశించి చచ్చిపోతున్న లోకానికి సువార్తను తీసికొని వెళ్లనందుకు సాకును వెదకడానికి బదులు, ప్రతి స్థలంలోని సమస్త ప్రజలకు క్రీస్తువారి కథను పంచుకునే మార్గాలకొరకు మనం అన్వేషించవలసినవారమైయుంటాం!

## ముగింపు

"ఒకని ఆలోచనలు తప్పు మోపుచు తప్పు లేదని చెప్పుచుండగా" (రోమా 2:15) అనేదాన్ని గూర్చి మనం చదువుచుండగా, పౌలు యొక్క భావమేమో నీవు గ్రహించి యుండవచ్చు. "దోషివి! దోషివి!" అని నీ మనస్సాక్షి వేసిన కేక యొక్క స్వరాన్ని నీవు వినియుంటావనేది నిస్సందేహం. అందులో తప్పేమీ లేదు. నీ మనస్సాక్షి మంచిగా పనిచేసే స్థితిలో ఉందని అది చూపుతోంది. అయినా, దోషము నీ ఆత్మను నింపినప్పుడు, నీవు చేయవలసిందేమి?

దోషానికి బైబిలు జవాబేమంటే, యేసు రక్తము ద్వారా దాన్ని శాశ్వతంగా తొలిగించు కొనడం. దైవప్రేరిపితుడైన ఒక లేఖకుడు యిలా రాశాడు, "... క్రీస్తుయొక్క రక్తము, నిర్జీవ క్రియలను విడిచి జీవముగల దేవుని సేవించుటకు మీ మనస్సాక్షిని ఎంతో యెక్కువగా శుద్ధిచేయును" (హెబ్రీయులకు 9:14). మనం ఆయనకు లోబడినప్పుడు, మన మనస్సాక్షి యేసు రక్తముచే శుద్ధిచేయబడును. "మనస్సాక్షికి కల్మషము తోచకుండునట్లు ప్రోక్షింపబడిన హృదయములు గలవారమును, నిర్మలమైన ఉదకముతో స్నానముచేసిన శరీరములు గలవారమునై" యుంటాం (హెబ్రీయులకు 10:22). "నిర్మలమైన ఉదకముతో" స్నానముచేసిన శరీరములు గలవారమనేది బాప్తిస్మాన్ని సూచిస్తున్నట్టు అనేకమంది పండితులు అంగీకరిస్తారు. నమ్మిన విధేయతను బాప్తిస్మమందు "మనస్సాక్షిని శుద్ధీకరించడంతో" పేతురు జతకూర్చి "దేవుని విషయమై నిర్మలమైన మనస్సాక్షినిచ్చు" ప్రత్యుత్తరమన్నాడు (1 పేతురు 3:21).

శుద్ధీకరింపబడిన మనస్సాక్షి యొక్క ఆశీర్వాదమును నీవు తెలిసికొనగోరితే – నేడే యేసు బలియాగమునందు నమ్మికయుంచి ఆయనకు నీ జీవితాన్ని సమర్పించుకో!

## సువార్తికులకు, ఉపదేశకులకు నోట్సు

ఈ పాఠాన్ని ముగించడంలో, యింతవరకు బాప్తిస్మం పొందనివారిపై నేను దృష్టి

కేంద్రీకరిస్తాను. ఆత్మ సంబంధమైన అవసరతలో ఉన్న క్రైస్తవులకు అప్పీలు చేయ నీవు కోరవచ్చు. అనేకమంది క్రైస్తవులు దోషభరితమైన మనస్సాక్షితో బాధింపబడవచ్చు – కొందరు మారుమనస్సు పొందనొల్లకున్నందున కావచ్చు. మనం వెలుగులో నడువ నిష్టపడితే, యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేస్తుంది (1 యోహాను 1:7; 9వ వచనాన్ని చూడు).

---

సూచనలు

[1]This approach was taken by J. D. Thomas, *Romans,* The Living Word series (Austin, Tex.: Sweet Publishing Co., 1965), 14-16. [2]C. K. Barrett, *A Commentary on the Epistle to the Romans* (London: N.p., 1957); quoted in Leon Morris, *The Epistle to the Romans* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1988), 125. [3]గ్రీకు మూల వాక్యానికి బ్రాకెట్లు లేవు. [4]Steven Barabas, "Conscience," in *The Zondervan Pictorial Bible Dictionary,* ed. Merrill C. Tenney (Grand Rapids, Mich.: Regency Reference Library, Zondervan Publishing House, 1963), 180-81. [5]ఈ "Law" అనడానికి ముందు గ్రీకు మూలంలో ("the") అనే పదం లేదు, అయితే తరువాత వచ్చే "Law" అనే దానికి ఉంది. ఈ రెండును మోషే "ధర్మశాస్త్రాన్ని" సూచిస్తున్నాయి. [6]C. G. Wilke and Wilibald Grimm, *A Greek-English Lexicon of the New Testament,* trans. and rev. Joseph Henry Thayer (Edinburgh: T. & T. Clark, 1901; reprint, Grand Rapids, Mich.: Baker Book House, 1977), 660. [7]మాటల్లో ఉన్న పోలికను బట్టి, రోమా 2:14, 15, యిర్మీయా 31:31–34 వాగ్దానం యొక్క నెరవేర్పు అయ్యున్నట్టు కొందరు తీర్మానించారు. కాని పాత నిబంధన కాలంలో ఉండిన అన్యజనుల "స్వాభావికమైన" చట్టాన్ని సూచించేదే. యిర్మీయాలోనిది యేసుక్రీస్తువారి "క్రొత్త నిబంధన" – క్రొత్త నిబంధనలో యిది క్రైస్తవులను సూచించింది (హెబ్రీయులకు 8:7–13 చూడు). [8]*The Analytical Greek Lexicon* (London: Samuel Bagster & Sons, 1971), 213. [9]W. E. Vine, Merrill F. Unger, and William White, Jr., *Vine's Complete Expository Dictionary of Old and New Testament Words* (Nashville: Thomas Nelson Publishers, 1985), 122. [10]Walter Bauer, *A Greek-English Lexicon of the New Testament and Other Early Christian Literature,* 2d ed., rev. William F. Arndt and F. Wilbur Gingrich (Chicago: University of Chicago Press, 1957), 794.

[11]Prentice Meador, Jr., untitled sermon preached at Prestoncrest church of Christ, Dallas, Texas, n.d., cassette. [12]Morris, 128. [13]Alfred Tennyson, "Sea Dreams," *The Works of Tennyson,* ed. Hallam Tennyson (New York: Macmillan Co., 1923), 155. Tennyson (1809-1892) was the preeminent English poet of his time. [14]Quoted in Bruce Barton, David Veerman, and Neil Wilson, *Romans,* Life Application Bible Commentary (Wheaton, Ill.: Tyndale House Publishers, 1992), 51. [15]ఈ ఉదాహరణకు నా ఐడియా Thomas 14–15నుండి వచ్చింది. [16]Ibid., 14. [17]రోమా 14, 15ల్లో "మనస్సాక్షి" అనే పదం కన్పించదు. పౌలు చెప్పినదానిలో ఎక్కువ అది కీలక భావనయైయుంది (14:14, 23 చూడు). [18]*The Interlinear Greek-English New Testament: The Nestle Greek Text with a New Literal English Translation by Alfred Marshall* (London: Samuel Bagster & Sons, 1985), 580. [19]Douglas J. Moo, *Romans,* The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 2000), 126. [20]John R. W. Stott, *The Message of Romans: God's Good News for the World,* The Bible Speaks Today series (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1994), 86.

[21]Richard A. Batey, *The Letter of Paul to the Romans,* The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1969), 38. [22]Chris Bullard, "A Universe in Reverse," sermon

preached at Overland Park church of Christ, Overland, Kansas, 10 February 1991, cassette.
[23]"Antivenin" means "anti-venom." [24]Thomas, 15.

| **యూదుల ధర్మశాస్త్రము** | **సంబంధం** | **అన్యజనుల "చట్టం"** |
|---|---|---|
| వైదిక చట్టాలు<br>బలులు<br>ఆరాధన | దేవునికి | పితరుల పారంపర్యములు<br>బలులు |
| నైతిక న్యాయ చట్టము<br>పౌర విధులు కట్టడలు | యితరులకు | నైతిక చట్టాలు<br>తప్పు ఒప్పుల భావం |
| వ్యక్తిగత నిర్బంధాలు<br>మనస్సాక్షి | తనకు | వ్యక్తిగత నిర్బంధాలు<br>మనస్సాక్షి |